WWW.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
26-5-2025



## ఖమ్మంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



జాతీయ గౌరవానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాకంతో ఖమ్మం నగరం ఆదివారం ఉదయం మేళతాళాలతో మార్మోగిపోయింది. 'ఆపరేషన్ సింధూర్' విజయవంతంగా ముగిసిన అనం తరం భారతీయ మహిళా మోర్చా పిలుపు మేరకు నిర్వాహితమైన తిరంగ ర్యాలీ ఘనంగా, ప్రశాంతంగా, దేశభక్తి ఊపిరిగా సాగింది.

07

## దేశం జోలికొస్తే నారీమణుల సత్తా చూపిస్తాం

- ఆపరేషన్ సిందూర్
- అందుకు నిదర్శనం ఉగ్రవాదులకు చుక్కలు చూపించిన భారత ఆర్మీ
- శాల్యూట్ కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్
- బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం పట్ల మహిళల హర్షం

06



## నేనున్నా... అధైర్య పడకండి

మూగజీవాలు కోల్పోయిన రైతులకు అండగా మంత్రి పొంగులేటి



08



05

# సర్వే 88సిలో సర్వనాశనం?

## ఖమ్మం గొల్లగూడెం భూమి కబ్జా

### మంత్రి ఆదేశాలపై విభాగాల ఉదాసీనత

### జాయింట్ కలెక్టర్ ఫీల్డ్ విజిట్.. ఫలితమేంటి?

నగర అభివృద్ధి వేగంగా సాగుతున్న నేపథ్యంలో, కొంతమంది భూబాధితులుగా మారిన ప్రబల గ్రూపులు ప్రభుత్వ భూములపైనా కన్నేశాయి. పట్టభద్రుల నగరంగా పేరు గడించిన ఖమ్మం నగరంలోని సిటీలోని గొల్లగూడెం రోడ్డులోని అత్యంత విలువైన 2.4 ఎకరాల ప్రభుత్వ భూమి — సర్వే నెంబర్ 88C — ప్రస్తుతం చట్ట విరుద్ధంగా ఆక్రమణకు గురవుతుండడం శోచనీయం.

ఖమ్మం, మహా

**జాయింట్ కలెక్టర్ విజిట్ – ఫలితం లేనిదేనా?**

అధికారికంగా జాయింట్ కలెక్టర్ స్థాయిలో విజిట్ జరిగినప్పటికీ, దీని ఫలితంగా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. కార్యాచరణ గైడ్‌లైన్‌లు, మంత్రి ఆదేశాలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయని పరిస్థితి చూస్తుంటే, భూమి అక్రమ ఆక్రమణ వెనుక ఉన్న ప్రాబల్యాలు ఎంత బలమైనవో అర్థమవుతోంది.

Follow: @ANNTELUGU
26-5-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మహా, కారేపల్లి:** సింగరేణి మండల పరిధిలో ని మాదారం కే.వీ. విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 20042005 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి గురువులను పూర్వ విద్యార్థులు పాఠశాల నుండి మేళ,తాళాలు, చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో గ్రామంలో గల కమ్యూనిటీ హాల్లో ఆహ్వానించారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి సగౌ రవంగా తీసుకెళ్లారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 ఏళ్ల కిందట పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అంతా ఒకే వేదికపై చేరుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు, మెమం టోలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాం డెంట్ రంగారావు, ఇన్చార్జి పగడాల నాగేశ్వరరా వు, ఉపాధ్యాయులు రావుల శ్రీను, సంగమూరి రామకృష్ణ, బానోత్ శంకర్, గోరేపాటి వెంకటేశ్వర్లు, తల్లడి మల్లయ్య, ఏజీసీఎం చర్చి పాస్టర్ ఎం ఏలియా, నిర్వాహక కమిటీ సభ్యులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో కొలతల పద్ధతి వద్దు



**కారేపల్లి, మహా:** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొలతలు పద్ధతి రద్దుచేసి రోజువారి కూలీ 600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కేసగాని ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండలం గాంధీనగర్ లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేని సమయంలో కుటుంబానికి ఆసరాగ ఉంటుందని పేదలు ఉపాధి పనికి వస్తున్నారన్నారు పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు కల్పించ పోవటంతో ఎర్రని ఎండలోనే కూలీలు పనులు చేస్తున్నారని తెలిపారు. ఎండల వేడికి తీసుకువెళ్లిన మంచినీరు కూడా వేడెక్కి తాగ లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించకపోగా ఫోటో పద్ధతి అంటూ కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. కూలీ పైకం చెల్లింపులో కూడా తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాప్యం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసం వెంకటేశ్వర్లు, ఎరిపోతు ముత్యం, గోవర్ధనగిరి దశరథ్, ఈసం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహా జాతర కరపత్ర ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం, మే 25 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల కొత్తగూడెం క్లబ్బులో జూన్ 8 ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగు జిల్లా వ్యాప్త మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాజ్యాంగ రక్షణ కొరకు మాలల మహా జాతర పేరిట నామకరణం చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదురుగా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాలు కొత్తగూడెం, భద్రాచలం, పినపాక,ఇల్లందు, అశ్వరావుపేట నియోజకవర్గాల్లో ఉన్నటువంటి మాల కుటుంబాలన్నీ రాజకీయాలకు అతీతంగా జూన్ 8న జరగబోయే మాలల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నాలన్నారు.



# హై టెన్షన్ సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థకు శ్రీకారం



**ఖమ్మం, మహా:** వినియోగదారుల హై టెన్షన్ 11 కిలోవోల్ట్, 33 కిలోవోల్ట్, ఆపై వోల్టేజి సర్వీసుల మంజూరును వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టామని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు.హై టెన్షన్ 11 కిలోవోల్ట్, 33 కిలోవోల్ట్, ఆపై వోల్టేజి సర్వీసుల మంజూరును సరళీకృతం చేయడానికి హై టెన్షన్ మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీసు, కార్పొరేట్ ఆఫీసులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 11 కిలోవోల్ట్ దరఖాస్తులను సర్కిల్ ఆఫీసు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కమర్షియల్ అధికారి పర్యవేక్షిస్తారని, 33 కిలోవోల్ట్, ఆపై వోల్టేజి దరఖాస్తులను కార్పొరేట్ ఆఫీసు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కమర్షియల్ అధికారి పర్యవేక్షిస్తారని తెలిపారు.ఈ సింగిల్ విండో విధానం ద్వారా వినియోగదారులు తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పోర్టల్ లో అవసరమైన పత్రాలతో హై టెన్షన్ దరఖాస్తులను (తెలంగాణ ఐపాస్ లో నమోదు కానివి) నమోదు చేసుకుంటే, కొత్త అప్లికేషన్ నంబర్ (యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్) ఉత్పన్నమవుతుంది. ఈ దరఖాస్తులు సంబంధిత సర్కిల్ ల డాష్ బోర్డులో కనిపిస్తాయి. ప్రతిరోజూ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కమర్షియల్ అధికారులు డాష్ బోర్డును పర్యవేక్షిస్తారు.దరఖాస్తు నమోదైన తర్వాత 11 కిలోవోల్ట్, 33 కిలోవోల్ట్, ఆపై వోల్టేజి దరఖాస్తులు ఎస్టిమేట్ల కోసం సంబంధిత అధికారులకు పంపబడతాయి. సర్కిల్ ఆఫీసు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కమర్షియల్ ఫీల్డ్ సిబ్బంది ఫీజిబిలిటీ కోసం లొకేషన్ ను సందర్శిస్తారు. 33 కిలోవోల్ట్, ఆపై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీసు అధికారులు అనుమతిస్తారు.33 కిలోవోల్ట్, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఆన్ లైన్ లో సంబంధిత చీఫ్ ఇంజనీర్ కమర్షియల్ & రెగ్యులేటరీ అఫైర్స్ కమిటీ/తెలంగాణ ట్రాన్స్ కోకు ఫీజిబిలిటీ కోసం పంపబడతాయి.11 కిలోవోల్ట్ దరఖాస్తులను పరిశీలించి, ఫీజిబిలిటీ ఉంటే రెండు రోజుల్లో అప్ లోడ్ చేయబడతాయి. సాధ్యం కాకపోతే, రెండు రోజుల్లో రిమార్కులతో వినియోగదారునికి ఎస్ఎంఎస్ పంపబడుతుంది. 33 కిలోవోల్ట్, ఆపై వోల్టేజి దరఖాస్తులను పరిశీలించి, అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు సమయానుగుణంగా మంజూరు చేయబడతాయి.సింగిల్ విండో వ్యవస్థ ద్వారా సర్వీసులు త్వరితగతిన మంజూరవుతాయని, ఆఫీసులకు పదేపదే రాకుండా దరఖాస్తు స్థితిని ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని తెలిపారు. ఇది పారదర్శకతను పెంచుతుందని, వినియోగదారులకు దరఖాస్తు స్థితి గురించి ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించబడుతుందని వివరించారు.

## ధారా బాలరాజు మరణం పార్టీకి తీరని లోటు



**బోనకల్, మహా:** దారా బాలరాజు మరణం పార్టీకి తీరని లోటు అని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు ఆదివారం గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మాజీ జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, పలువురు మండల కాంగ్రెస్ నాయకులు స్పందిస్తూ.. బాలరాజు మృతి బాధాకరమని అన్నారు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా, గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టపరిచేందుకు అహర్నిశలు కృషి చేశారన్నారు, బాలరాజు మృతి మృతి పార్టీకి తీరనిలోటు అని, వారి కుటుంబానికి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# పొద్దుటూరి ని పరామర్శించిన ఆర్యవైశ్య వర్కింగ్ ప్రెశిడెంట్



**దమ్మపేట ,మే 25 మహా :** ఇల్లందు మండల ఆర్యవైశ్య సంఘం ప్రశిడెంట్ పొద్దుటూరి నాగేశ్వరరావు ను ,దమ్మపేట కు చెందిన జిల్లా ఆర్యవైశ్య వర్కింగ్ ప్రెశిడెంట్ దారా యుగంధర్ ఆదివారం పరామర్శించారు. ఆర్యవైశ్యుల కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా అధైర్య పడవద్దని , సంఘం తరపున ఆదుకుంటామాని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దారా మాట్లాడుతూ ఇటీవలవిద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ,(శ్రీ ఆదిత్య సాయి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ యజమాని )గత ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో షాపులో ఉన్నటువంటి వ్యవసాయానికి ఉపయోగపడే ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు పూర్తిగా దగ్ధమైపోయాయన్నారు. సుమారు రెండు కోట్ల 70 లక్షల ఆస్థి నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంబల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పసుమర్తి రామభద్రరావు , మండవల్లి సురేష్ , బిక్కామల్ల సుధాకర్ ,కంచర్ల వాసు ,చారుగుండ్ల ప్రదీప్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఐటిడిఏ పాఠశాలలో మైండ్ స్పార్క్ విద్య దేశానికే ఆదర్శం

**దమ్మపేట ,మే 25 మహా :** తెలంగాణా రాష్ట్రంలోని ఆశ్రమ గిరిజన పాఠశాల లో మైండ్ స్పార్క్ విద్య దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని భద్రాచలం ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ (ప్లెయిన్ ఏరియా) శ్రీమతి చందన సర్పే కొనియాడారు. ఇటీవల డిల్లీలో నిర్వహించబడిన "పాల్ వర్క్స్ " ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్రం తరపున ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాడ్లాడుతూ గిరిజన విద్యార్థుల పై పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (పాల్) వలన ఏర్పడిన ప్రగతిని ,తాను మూడు విద్యా సంవత్సరాల లో గమనించిన మార్పు లను ప్రస్తావించారు. తెలంగాణ లో ఆశ్రమ గిరిజన పాఠశాల లో మైండ్ స్పార్క్ ,పాల్ ,వంటి వ్యక్తి గత కంప్యూటర్ విద్యాకోర్సుల వలన గిరిజన విద్యార్థుల కు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఇన్వెస్టర్లు ,విద్యారంగ నిపుణులు ,పలు ఎడెక్ట్ సంస్థలు ,పాలసీ మేకర్లు హాజరయ్యారు. ఆశ్రమ గిరిజన విద్యార్థులు మైండ్ స్పార్క్ విద్య ద్వారా అమలవుతున్న పాల్ విధానం వలన వచ్చిన వ్యక్తి గత అభివృద్ధి ,ఆత్మవిశ్వాసం లో పెరుగుదల గురించి వివరించారు. ఈ విధానం వలన ఇతర రాష్ట్రంలో కూడా విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందని ,పాల్ (పర్సనలైజ్డ్ ఎడాప్టింగ్ లెర్నింగ్ ) ను దేశ వ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.





# ఘనంగా సరస్వతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 25 సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్ర బృందం

**వరంగల్, మహా:** కరీమాబాద్ బొమ్మల గుడి జంక్షన్ లోని సరస్వతి ఉన్నత పాఠశాలలో 1999 2000 పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు, ముందుగా విద్యా పాఠాలు నేర్పిన గురువులు ప్రభాకర్ రెడ్డి. అశోక్. ప్రీతి. సుగుణ. ఉప్పలయ్య. మధుసూదన్. లక్ష్మీ.స్వరూప రాణి.శివ నాగ కుమార్. సుభాష్ గార్లను ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్ర బృందం ఎంతో ఆనందంగా ఆత్మీయంగా అందరినీ పలకరించుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు, పాఠశాల అభివృద్ధికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీణవంక కిరణ్ కుమార్. రవ్వల ప్రభాకర్. శ్రీపాద శ్యాంసుందర్. డి కవిత. పి కౌసల్య. కృష్ణవేణి. వి స్వప్న. ప్రవీణ్. శ్రీలత. కే విజయలక్ష్మి. రాజేష్. సురేష్. నాగరాజు. రత్నాకర్.రామకృష్ణ. డి స్వప్న. స్వప్న కుమారి. స్వాతి. అనిల్. సంతోష్. శివయ్య. పద్మ. వాసవి. స్వాతి.శ్రీనివాస్. నవత. టి రజిత. టి స్వప్న. శ్రీదేవి. రజిని నాగమణి. సుజాత. సుమలత. సమతా భావన. స్కూలు అటెండర్ పారిజాతం తదితరులు పాల్గొన్నారు...





# చేతి వృత్తిదారుల సంక్షేమం కోసం కేంద్రం కృషి

**నేలకొండపల్లి, మే 25 మహా:** చేతి వృత్తిదారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని రాయగూడెం లో ఆదివారం పీఎం విశ్వకర్మ పథకం కిట్ల ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆర్థిక స్వాలంభన సాధించాలని సూచించారు. చేతి వృత్తిదారులకు గుర్తింపును ఇచ్చి... వారికి ప్రత్యేకంగా కిట్లు ను అందించిన ఘనత బీజేపీ కి దక్కుతుందని అన్నారు. కేంద్రం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేంద్రం అనేక, పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. కేంద్రం అందించే పథకాల పై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్ని స్థానాలలో పోటీ చేసి విజయడంకా మోగించేందుకు సైనికుల్లా పని చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలే పార్టీ గెలుపు కు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యాక్షుడు కొండ హర్షవర్ధన్. కాళంగి వెంకటేశ్వర్లు, పోతనబోయిన శేషు, సూరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.వి రామిరెడ్డి పిలుపు

**నేలకొండపల్లి, మే 25 మహా:** ఈనెల 30న ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం పెదపాక మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ఉపాధి హామీ పనికి రోజుకు 600 కూలి ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి 200 రోజుల పాటు పని కల్పించాలని, కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని పనిచేసే భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, కొడవలి, గొడ్డలి లాంటి వస్తువులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడిలో వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానీకం వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు తమ సంఘాల తరపున వ్యవసాయ కార్మిక సంఘానికి కూలీలకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసేందుకు కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొంటామన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, గడిపూడి వెంకటేశ్వర్లు(స్వామి), బొడ్డు ఆంజనేయులు, ఎడవల్లి సైదమ్మ, తాళ్లపల్లి బేబీరాణి, తాళ్లపల్లి రమాదేవి, గంజికుంట్ల వెంకటయ్య, ధీరావత్ నాగేశ్వరరావు, కొలికిపొంగు వెంకటనర్సు, కోలికపొంగు లక్ష్మణ్, పొట్టపింజర పుల్లయ్య, తిరుపతిరావు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




# జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**నేలకొండపల్లి, మే 25 మహా:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూన్ 9న జాతీయ కార్మిక సంఘాలు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి సమావేశం సిఐటియు నాయకులు పగిడికత్తుల నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 20న చేపట్టిన సార్వత్రిక సమ్మె అనువార్య కారణాల వల్ల వాయిదా వేసి జూన్ 9న జరిపేందుకు జాతీయ కార్మిక సంఘాలు నిర్ణయించాయని వారు చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. అనేక ఏళ్లపాటు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని మార్పు చేసి బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, గుజరాత్, చత్తీస్గడ్ రాష్ట్రాల్లో 12 గంటల పని పని విధానాన్ని కొనసాగిస్తుందని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు యూనియన్లు పెట్టుకునే చట్టాలను కల్పించాలని వారు కోరారు. కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, భీమా సౌకర్యాలు, 60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి 5 వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పని గంటల పెంపునకు వ్యతిరేకంగా, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు కట్టెకోల వెంకన్న, గంజికుంట్ల వెంకటయ్య, పొట్టపింజర స్టాలిన్, పెద్దపాక మల్లేశ్వరరావు, గడిపూడి వెంకటేశ్వర్లు(స్వామి), సామల మల్లికార్జునరావు, లక్ష్మయ్య, కె.వి చారి, సైదమ్మ, తిరపారావు, డి నాగేశ్వరరావు, కొలికపొంగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దారా బాలరాజు పార్థివదేహానికి నివాళులర్పించిన మల్లు భట్టి విక్రమార్క

**మధిర, మహా:** మధిర పట్టణంలో ఆత్కూరు గ్రామంలో మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతికి గురైన మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మల్లు నందిని దంపతులు హుటాహుటిన హైదరాబాదు నుండి మధిర చేరుకొని బాలరాజు పార్థివదేహానికి నివాళులర్పించి,కన్నీటి పర్యంతమయ్యారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మేమున్నామనే భరోసా ఇచ్చారు దారా బాలరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అన్నారు



# శివాలయాన్ని దర్శించుకున్న పీవీ శ్రీనివాస్

**కూసుమంచి, మే 25, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయం కూసుమంచి శ్రీ రామలింగేశ్వర స్వామిని రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ పీవీ శ్రీనివాస్ సతి సమేతంగా దర్శించుకున్నారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన ఆదివారం సాయంత్రం తన కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంకు వచ్చారు. వారిని దేవాలయ పాలకమండలి చైర్మన్ గుండా ప్రదీప్ రెడ్డి, పాలక సభ్యులు, కూసుమంచి ఇంచార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీ, దేవాదాయశాఖ మేనేజర్ శ్రీకాంత్, స్థానిక భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు శేషగిరి శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ చరిత్రను అర్చకులు శేషగిరి శర్మ వివరించారు. అనంతరం చైర్మన్, పాలక సభ్యులు పీవీ శ్రీనివాస్ ను, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.కూసుమంచి శివాలయం ఎంతో అభివృద్ధి చెందింది: పీవీ..నేను ఇక్కడే పుట్టి, ఇక్కడే



పెరిగాను. నేను చదువుకునే టైంలో కూసుమంచి శివాలయం చాలా వెనకబడి ఉండేది. కూలిపోయి శిథిలావస్థలో ఉంది. పురాతన , కాకతీయుల కాలం నాటి శివాలయం కావడంతో నేను స్నేహితులతో కలిసి వచ్చి దర్శనం చేసుకునే వాడ్ని అని సమాచార హక్కు చట్టం చైర్మన్ పీవీ శ్రీనివాస్ గుర్తు చేసుకున్నారు. కూసుమంచి శివాలయం ఇప్పుడు చాలా అభివృద్ధి చెందిందని, అతిపెద్ద దేవాలయాల్లో కూసుమంచి శివాలయం ఒకటని ఆయన అన్నారు. కూసుమంచి శివాలయం కు



ఎంతో చరిత్ర ఉందని,ఈ శివాలయం అభివృద్ధికి తన వంతు కృషి ఉంటుందని హామీ ఇచ్చారు. శివాలయం మరింత అభివృద్ధి చెందాలని, పెద్ద దేవాలయాలకు దీటుగా అభివృద్ధిలో ముందుకు పోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఆయన ఆశ భవాని వ్యక్తం చేశారు. శివాలయం కు రాగానే స్వాగతం పలికి ఆత్మీయత చూపించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కూసుమంచి ఎస్ఐ నాగరాజు, పాలక సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# సర్వే 88సిలో సర్వనాశనం?

## జాయింట్ కలెక్టర్ విజిట్ - ఫలితం లేనిదేనా?

అధికారికంగా జాయింట్ కలెక్టర్ స్థాయిలో విజిట్ జరిగినప్పటికీ, దీని ఫలితంగా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. కార్యాచరణ గైడ్‌లైన్ లు, మంత్రి ఆదేశాలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయని పరిస్థితి చూస్తుంటే, భూమి అక్రమ ఆక్రమణ వెనుక ఉన్న ప్రాబల్యాలు ఎంత బలమైనవో అర్థమవుతోంది.

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగర అభివృద్ధి వేగంగా సాగుతున్న నేపథ్యంలో, కొంతమంది భూబాధితులుగా మారిన ప్రబల గ్రూపులు ప్రభుత్వ భూములపైనా కన్నేశాయి. పట్టభద్రుల నగరంగా పేరు గడించిన ఖమ్మం నగరంలోని సిటీలోని గొల్లగూడెం రోడ్డులోని అత్యంత విలువైన 2.4 ఎకరాల ప్రభుత్వ భూమి గా సర్వే నెంబర్ 88ఇ గా ప్రస్తుతం చట్ట విరుద్ధంగా ఆక్రమణకు గురవుతుండడం శోచనీయం. కోర్టు ఇప్పటికే ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునిచ్చినప్పటికీ, కొందరు ప్రయివేటు వ్యక్తులు ఆ ఉత్తర్వులను తృణప్రాయంగా తీసుకుంటూ, భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసే ప్రయత్నం చేస్తుండటం స్థానిక ప్రజలను, ప్రజాప్రతినిధులను కలవరపరుస్తోంది. ఈ వ్యవహారాన్ని వారం క్రితం 20వ డివిజన్ లో జరిగిన అధికారిక కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లిన కార్పొరేటర్, తక్షణమే స్పందించిన మంత్రి, భూమిని సర్వే చేసి తిరిగి ప్రభుత్వానికి స్వాధీనం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు. కానీ జాయింట్ కలెక్టర్ ఫీల్డ్ విజిట్ చేసినప్పటికీ, మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లేని పరిస్థితులు, చర్యలు లేకపోవడం వంటివి బాధాకరంగా మారాయి. ఇది ప్రభుత్వ యంత్రాంగ నిస్సహాయతను ప్రతిబింబిస్తోంది.

### సర్వే నెంబర్ 88ఇ - ఖమ్మం నగరంలో పెరిగిన కబ్జా కోరులు

ఖమ్మం నగరం – గొల్లగూడెం రోడ్డులోని సర్వే నంబరు 88ఇ లో ఉన్న 2.4 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమి ప్రస్తుతం శ్రద్ధకు లోనవుతోంది. ఖచ్చితంగా కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇది ప్రభుత్వ ఆస్తి అని నిర్ధారించబడినప్పటికీ, కొంతమంది ప్రబల ప్రయివేటు వ్యక్తులు ఫెన్సింగ్ ద్వారా భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న సంగతిని ఒక సాధారణ సంఘటనగా విస్మరించలేం. ఈ పరిణామాలను ముందుగానే గుర్తించిన 20వ డివిజన్ కార్పొరేటర్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం, ఆయన స్పందన, జాయింట్ కలెక్టర్ కు ఇచ్చిన ఆదేశాలు అన్నీ ప్రజలకు న్యాయం జరగబోతుందన్న భరోసాను కలిగించాయి. కానీ, ఆ తర్వాత చోటు చేసుకున్న నిశ్శబ్దం, విభాగాల మధ్య అసమన్వయం, చర్యల లోపం గా ఇవన్నీ సంకేతాత్మకంగా ప్రభుత్వ యంత్రాంగంలోని లోపాలను వెలికితీస్తున్నాయి.

## ప్రభుత్వ భూమిని రక్షించండి!

**ఇప్పటికే పట్టణాభివృద్ధి పేరిట అనేక ప్రభుత్వ భూములు లాబీ మూలంగా ప్రయివేటు పరం అయిన దృష్ట్యా, ప్రజలు గట్టిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. "భూమిని వెంటనే స్వాధీనం చేసుకుని, ప్రజల హక్కులను కాపాడండి" అనే నినాదం ఇప్పుడు రెగ్యులర్ ఫైళ్లను కదిలించే శబ్దంగా మారుతోంది.**

## మున్సిపల్ శాఖ - రెవెన్యూ శాఖ సమన్వయం లోపించిందా?

ఈ స్థలంపై ప్రభుత్వాన్ని వ్యతిరేకించి ఎటువంటి చర్యలు లేకుండా ఆక్రమణ యత్నం సాగుతోందంటే, ఇది ఒక ఊహాజనిత నేరం కాదు. ఇది కబ్జాకు సంబంధించి ప్రభుత్వం వ్యవస్థలోని లోపాలను విపులంగా బహిర్గతం చేస్తోంది. మున్సిపల్ శాఖ ఏకపక్షంగా వ్యవహరిస్తోందా? లేక రెవెన్యూ శాఖ సంబంధిత కాగితాలను జాప్యం చేస్తున్నదా? అనే అనుమానాలు ఇప్పుడే పౌర సమాజాన్ని కలవరపెడుతున్నాయి.

# పేదలకు చేయూతనివ్వడమే లయన్స్ క్లబ్ లక్ష్యం



**ఖమ్మం సిటీ, మహా:** సమాజంలోని పేదలకు తమ వంతు కర్తవ్యంగా వారికి చేయూతనిస్తూ ఆదుకోవడమే తమ లక్ష్యమని ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు అన్నారు. శనివారం రాత్రి స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో క్లబ్ కమిటీ సమావేశం డాక్టర్ బొల్లికొండ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నేరు వరద బాధితులను ఆదుకోవడంలో తాము ముందున్నామన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఆర్థిక వనరులను సమకూర్చుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన నిరుపేద మహిళ చామకూరి పావనికి దాదాపు 7వేల రూపాయల విలువ చేసే కుట్టు మిషన్ ను అందజేశారు. ఆ గ్రామానికి చెందిన నరసయ్య ఆమె ఆర్థిక స్థితిగతులను తన దృష్టికి తీసుకురాగా ఆమె కుటుంబ పరిస్థితిని పరిగణలోకి తీసుకొని ఈ కుట్టు మిషన్ కు ముందుగా ఆమెను ఎంపిక చేశామన్నారు. పావనికి సమావేశం అనంతరం కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, పి డి జి లయన్ డాక్టర్ రాఘవరెడ్డి, ఆర్ సి లయన్ డిపిసి రావు, లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు కమర్తపు కిరణ్, విశ్వేశ్వర రావు, ఎన్ వెంకటయ్య, దుర్గా నాగేశ్వరరావు, జగదీష్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో మహిళా మృతి..



**కూసుమంచి, మే 25, మహా:** పాము కాటు గురై చికిత్స పొందున్న ఓ మహిళా మృతి చెందిన సంఘటన కూసుమంచి మండలం నర్సింహులగూడెంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలం నర్సింహులు గూడెం గ్రామానికి చెందిన పెరుమాళ్ళపల్లి విజయ(38) వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈనెల 22న రాత్రి 12గంటలకు ఇంట్లో చాపపై పడుకోగా పాము కాటేసింది. కుటుంబసభ్యులు గుర్తించడంలో ఆలస్యం కావడంతో తెల్లవారుజామున ఆమెకు సీరియస్ కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ తెలిపారు. విషయం తెలుసుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం మార్చరికి తరలించారు. వర్షాలు వస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు..ఏదైనా కుట్టినట్లు అనిపిస్తే కచ్చితంగా వైద్యులను కలిసి పరీక్షలు చేయించుకోవాలని, నిర్లక్ష్యం చేయొద్దని కోరారు.

# దేశం జోలికొస్తే నారీమణుల సత్తా చూపిస్తాం

- ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనం
- ఉగ్రవాదులకు చుక్కలు చూపించిన భారత ఆర్మీ
- శాల్యూట్ కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్
- బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం పట్ల మహిళల హర్షం

**ఖమ్మం మహా:** భారతదేశంలో 26మంది మహిళల సిందూరాన్ని తుడిచి పైశాచిక ఆనందాన్ని పొందిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ పేరుతో ఇదే దేశ నారీమణులు, ఆర్మీ అధికారులు కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్‌ల రూపంలో చుక్కలు చూపించారని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా ఖమ్మం నగరంలో మహిళల ఆధ్వర్యంలో సిందూర్ యాత్రను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న మహిళలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ పహల్గాంలో పురుషులను తమ భార్యల ముందే అతి కిరాతంగా హతమార్చి వారి సిందూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు భారత ప్రధాని నరేంద్ర మోడీ తగిన గుణపాఠం చెప్పారని, నారీమణుల నేతృత్వంలో ఆపరేషన్ సిందూర్‌ను ఏర్పాటు చేసి ఉగ్రమూకలకు, పాకిస్తాన్‌కు తగిన శాస్తి చేశారని అన్నారు. ఇకపై దేశం జోలికొస్తే చావు తప్పదు అనేలా ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు నాయకత్వం వహించిన కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్‌లతో పాటు ఆపరేషన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ హిందువులా, ముస్లింలా అని నిర్ధారించుకొని మరీ 26మందిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు ఆర్మీ అధికారులు తగిన శాస్తి చేశారని ఎద్దేవా చేశారు. ఇకపై దేశం జోలికి, మహిళల సిందూరం జోలికి రావాలంటేనే చుట్టు పక్కదేశాలు గజగజ వణికిపోయే పరిస్థితి ఆపరేషన్ సిందూర్‌తో సాధ్యమైందని ధీమా వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం అహర్నిషలూ ప్రాణాలను ఫలంగా పెట్టి ప్రజలను కాపాడుతున్న జవాన్లకు దేశ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని, జాతీయవాదాన్ని బలంగా వినిపించడమే ఆర్మీకి మనమిచ్చే మద్దతు అన్నారు. దేశ ఆర్మీకి మహిళాలోకంతో పాటు, ప్రతి ఒక్కరూ మద్ధతు తెలపాలని ఈ సందర్భంగా కోరారు. 26వ తేదీన వైరా పట్టణంలో తిరంగ యాత్ర జరుగుతుందని,



జాతీయవాదులు అధిక సంఖ్యలో హాజరై జవాన్లకు మద్ధతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ సన్నే ఉదయ్ ప్రతాప్, బండారు నరేష్, నకరికంటి వీరభద్రం, విజయ రెడ్డి, దొడ్డ అరుణ, పమ్మి అనిత, నీరుకొండ ఉశా రాణి, శ్రీరామనేని మణి, మంద సరస్వతి, రజినీ రెడ్డి, సురేఖ, కనగంటి నాగమణి, దార్ల మల్లేశ్వరి, శిరీష తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**ఖమ్మం, మహా:** జాతీయ గౌరవానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాకంతో ఖమ్మం నగరం ఆదివారం ఉదయం మేళతాళాలతో మార్మోగిపోయింది. 'ఆపరేషన్ సింధూర్' విజయవంతంగా ముగిసిన అనంతరం భారతీయ మహిళా మోర్చా పిలుపు మేరకు నిర్వాహితమైన తిరంగ ర్యాలీ ఘనంగా, ప్రశాంతంగా, దేశభక్తి ఊపిరిగా సాగింది. సడలని ఉత్సాహంతో పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, స్త్రీపురుష ప్రజానీకం పాల్గొని ఖమ్మం నగరాన్ని త్రివర్ణ మయంగా తీర్చిదిద్దారు. గతవారం చోటుచేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ర్యాలీ ప్రశాంతంగా ముగిసింది. మాతృభూమిపై ప్రేమను ప్రతిఫలించేలా "వందేమాతరం", "భారత్ మాతాకీ జై" నినాదాలు నగర గగనాన్ని అలంకరించాయి. ఖమ్మం పట్టణ చరిత్రలో ఓ స్ఫూర్తిదాయక ఘట్టంగా ఈ ర్యాలీ నిలిచింది.ఖమ్మం నగరానికి ప్రత్యేక శోభ చేకూరింది. ఆదివారం రాత్రి సిసిఎస్ పోలీస్ స్టేషన్ శ్రీ రామాలయం వద్దకు పెద్ద సంఖ్యలో మహిళలు జెండాలతో హాజరయ్యారు. భారతీయ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఈ ర్యాలీని "ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ"గా నిర్వాహించారు. మొదటి నుంచి చివరి వరకు నగరం త్రివర్ణ పతాకాలతో కళకళలాడింది. ప్రతి వీధి, మలుపు, చౌరస్తా వద్ద దేశభక్తి నినాదాలు ప్రతిధ్వనించాయి.

## తిరంగానికి ఘనంగా పలికిన ప్రజల స్పందన

పాత బస్టాండ్ వరకు సాగిన ఈ దేశభక్తి ర్యాలీ మార్గమంతా పండుగ వాతావరణాన్ని తలపింపజేసింది. బాలలు, యువత, వృద్ధులు అందరూ త్రివర్ణ పతాకాల చేతబట్టి దేశమాతకు వందనం చేశారు. పాఠశాల విద్యార్థుల నాట్య ప్రదర్శనలు, పాటలు సభకు మరింత ముచ్చటగా మలిచాయి. మహిళలు ఈ దేశాన్ని కాపాడేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రతి సాంస్కృతిక, సామాజిక ఉద్యమానికి ముందు వరుసలో నిలబడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.* 'ఆపరేషన్ సింధూర్' విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన క్షణాలు.ర్యాలీ ముగింపు కార్యక్రమంలో ప్రసంగించిన మహిళా నేతలు, కార్యకర్తలు 'ఆపరేషన్ సింధూర్' విజయాన్ని వివరించారు. దేశ భద్రత కోసం సైన్యం చేసిన ప్రాణత్యాగాలను గుర్తు చేస్తూ, దేశమాతను గర్వించదగిన ఘటనగా పేర్కొన్నారు. యువత ఈ ర్యాలీ నుంచి దేశభక్తిని సొంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఘటనలకు కేంద్రబిందువుగా నిలిచిన మహిళలు

పరిపూర్ణ శాంతిని కాపాడుకుంటూనే దేశభక్తిని చాటిన ఈ ర్యాలీలో మహిళల అంచెలెత్తిన ఉత్సాహం గమనించదగ్గది. తలపాగా ధరించి, చేతుల్లో జాతీయ జెండా పట్టుకుని కొందరు బాలికలు నడకలతో ర్యాలీలో ముందుండగా, పెద్ద వయసు మహిళలు దేశం కోసం బలిదానం చేసిన వీరులను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. గత వారంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈసారి పోలీసులు భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి సడలింపు లేకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. ట్రాఫిక్‌ను ముందుగానే మళ్లించి ర్యాలీ మార్గాన్ని ఖాళీ చేశారు. మహిళా పోలీసులతోపాటు ఎస్ఐలు, సీఐలు, డీఎస్పీ స్థాయి అధికారులు ర్యాలీకి అంతటా పర్యవేక్షణ కల్పించారు. పరిస్థితులపై డ్రోన్లతో నిఘా కూడా కొనసాగింది.







## ఘనంగా పివి శ్రీనివాస్ అభినందన సభ



భద్రాద్రి కొత్తగూడెం మే 25 (మహా): జర్నలిస్ట్ గా సామాన్య ప్రజల హక్కుల కొరకు పోరాడి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఆనాటి తెలంగాణ రాష్ట్ర సాధనకై గొంతెత్తి ప్రశ్నించిన పి.వి శ్రీనివాస్ కి తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ గా పదోన్నతులు తీసుకున్న సందర్భంగా ఆదివారం భద్రాచలంలోని శ్రీ సీతారామస్వామి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ లో కొత్తగూడెం విలేకరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఆర్.టి.ఐ కమిషనర్ శ్రీనివాస్ కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. సీనియర్ జర్నలిస్టుల అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్ గా పి.వి శ్రీనివాస్ నియమించినందుకు అభినందనలు ముఖ్యమంత్రికి జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అభినందన సభకు హాజరైన ప్రముఖులు,తెలంగాణ ఉద్యమకారులు, జర్నలిస్టులు మాట్లాడారు.తెలంగాణ ఉద్యమంలో మన జిల్లా తరపున ప్రధాన పాత్ర పోషించారన్నారు. సభలో అమరులైన తెలంగాణ ఉద్యమకారులకు నివాళులర్పించి మౌనం పాటించారు.ఆర్టిఐ చట్టాన్ని సద్వినియోగం చేసుకోండిఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్ ఉన్నాయని కొంతమంది అక్రమార్కులు ఆర్టీఐ చట్టాన్ని లాభాలుగా మలుచుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయని ఆరోపించారు. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ అనేది సరైన మార్గంలో ఉపయోగించుకోవాలని సందర్భంగా సూచించారు. బెదిరింపులకు పాల్పడేందుకు మాత్రమే ఈ సమాచార హక్కు చట్టాన్ని ఆడుతున్నారని దీనిపై తగు చర్యలు ఉంటాయంటూ హెచ్చరించారు. ప్రతి పౌరుడు కి రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ గురించి సమాచారం తెలిసి ఉండాలని అన్నారు. ఆర్టిఐ సమాచార హక్కు చట్టం విషయంలో పూర్తి సేవలు అందించడంలో సహకరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం పీవీ శ్రీనివాస్ కుటుంబానికిపుష్పగుచ్ఛలతో అభినందించి శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు, ప్రముఖ రాజకీయ నాయకుడు బిక్కసానినాగేశ్వరరావు,జే.ఏ.సి నాయకులు మల్లెల రామనాథం,మధువన్ నాగేశ్వరరావు, జేవీఎస్ చౌదరి, సీనియర్ జర్నలిస్టులు దుద్దుకూరి రామారావు,ఈ మంది ఉదయ్ కుమార్, ప్రముఖులు మేరెడ్డి జనార్దన్ రెడ్డి,న్యాయవాది జీవికె మనోహర్,ప్రముఖ విద్యాసంస్థల అధినేతలు జే.వి.ఎస్ చౌదరి, మాచవరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నేనున్నా... అధైర్య పడకండి

### మూగజీవాలు కోల్పోయిన రైతులకు అండగా మంత్రి పొంగులేటి



ఖమ్మం రూరల్ , మహా: నేనున్నానని... అధైర్య పడకండని.. 75 మూగజీవాలు కోల్పోయిన రైతులతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.. ఆదివారం మధ్యాహ్నం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరె కోడు గ్రామంలో కొందరి రైతులకు చెందిన సుమారు 75మేకలు మృత్యువాత పడ్డాయి.. మేతకు వెళ్లిన మేకలు మృత్యువాత పడడంతో రైతుల ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి.. దీంతో స్థానిక గిరిజన రైతులు కన్నీరు మున్నీరయ్యారు.. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ తదితరులు రైతులను ఓదార్చి మూగజీవాల ఘటనను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామ హాయం రఘురాం రెడ్డి తక్షణమే రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామని ఫోన్ ద్వారా రైతులకు హామీ ఇచ్చారు.

## అఖిల భారత యాదవ మహాసభఅడ్ హాక్ కమిటీ ఎన్నిక



ఇల్లెందు , మహా: యాదవ మహాసభ సమావేశం ఆదివారం పట్టణం లో జరిగింది. ఈ కార్యక్రమం లోగౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య సమక్షంలో మున్సిపల్ పరిధిలోని యాదవులు ఆదివారం నాడు సమావేశమై అఖిల భారత యాదవ మహాసభ తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ సలహాదారులుగా ప్రభు నాథ్ యాదవ్, కన్వీనర్ గా మారిరామ లింగం యాదవ్,ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలోఅఖిల భారత యాదవ మహాసభ చేపట్టబోయే కార్యక్రమాల గురించి తీర్మానంచేశారు.ఈసందర్భంగా ఏర్పడిన తాత్కాలిక కమిటీని అభినందించిన సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 100 సంవత్సరాలు నిండిన అఖిల భారత యాదవ మహాసభ ఈనాడు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తుందని, ఆ జెండా అండతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మన యాదవులు ఐక్యంగా పనిచేస్తున్నారని, వ్యక్తిగత సమస్యలతో ఏర్పడిన కొన్ని సంఘాలు అన్ని నదులు సముద్రంలో కలిసినట్లు ఏనాటికైనా ఈ సంఘాలు మళ్లీ అఖిల భారత యాదవ మహాసభ జండా క్రిందకు రావాల్సిందేనని, మన యాదవుల సమస్యలు అనేకం ఉన్నాయని,వాటినిసాధించుకోవాలంటే ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ, వర్గ విభేదాలు ఉన్నప్పటికీ మనమంతా ఐక్యంగా ఉంటేనే, మన వారిని చైతన్యం చేస్తేనే తప్ప మనం సాధించుకోలేమనివివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు చేతుల నాగేశ్వరరావు, పుట్ట ఉపేందర్,మొరి మేకల కోటయ్య , బండారి ప్రభాకర్, దుంపటిరవి, వంగపండ్ల నాగరాజు, కావేటి రమేష్, కోడి రాజేందర్, మేకల నాగేశ్వరరావు కొడారి రాజేందర్, ఎల్లబోయిన ప్రేమ్ కుమార్ పగడాల పవన్, దగ్గుల లింగయ్య కాసాని రాజేష్, కోడి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఎక్కువ మాట్లాడితే మీ ఇళ్లను కూడా లేపేస్తామన్నారు సారు

### మాజీ ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావు ముందు తమ సమస్యను వెల్లబుచ్చుకున్న మహిళలు



అశ్వారావుపేట మే 25 (మహా): అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావు గారు ఈరోజు దమ్మపేటలో పలు శుభకార్యాల్లో పాల్గొనేందుకు వెళ్లారు. కార్యక్రమంలో భాగంగా బంజారా కాలానికి వెళ్లి కార్యక్రమం చూసుకొని తరువాత కార్యక్రమానికి వెళ్తుండగా, అక్కడ ఉన్న మహిళలు ఆయన వద్దకు వచ్చి సార్ ఒక్కసారి మా ఇళ్ల దగ్గరికి రండి సార్ అంటూ వెంట పెట్టుకొని తీసుకెళ్ళి, పనికి వెళ్ళి వచ్చేలోపు రోడ్డు లేకుండా చేశారని, ఇదేంటి బాబు ఇలా చేశారని? ప్రశ్నించగా, ఎక్కువ మాట్లాడితే మీ ఇళ్లను లేపేస్తామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేసారు. వివరాల్లోకి వెళ్తే ఆ ప్రాంతంలో కాలువ వెడల్పు చేస్తున్నారు. అయితే ఇండ్లు ఉన్న వైపు కాకుండా మరో పక్క స్థలం ఉన్నప్పటికీ, జనం ఉండే ఇళ్ల వైపే ఎక్కువ వెడల్పు చేయడంతో రోడ్డు పోవడమే కాకుండా, అక్కడ నివసించే వారి ఇళ్లకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంది.. దీంతో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ సమస్యను పరిష్కరించాలని కోరారు.